# దక్షిణ పొలం

దక్షిణ పొలం అంటే మా వూరి అంతటికి ప్రాణం. మెట్ట ప్రాంతం అయినప్పటికీ పొలంలో వుండే దిగుడుబావి నీరు కొబ్బరినీరులా ఉంటుంది. చిలుకలేరు నీటిలా చలువ చేస్తుంది. పొలం చుట్టూ వుండే ఈత, తాటిచెట్లు ముఖ్య ఆకర్షణ. ఈ చెట్లు సంవత్స రానికి ఆరు నెలలు కల్లును స్రవిస్తూనే ఉంటాయి. ముతరాసి రాఘవులు ఏటా కౌలు పాడి కల్లుగీత గుత్తకు తీసుకుంటాడు. కరణం చెట్లు అనేటప్పటికి కొంచెం ఖరీదు. నిషా, ఘాటు అన్నీ ఎక్కువే. ఏవీ కలప కుండా నిఖార్స యిన ఒకే చెట్టు కల్లు రుచి బాగుంటుందని అంటారు.

## డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి

తమ కష్టాల్ని, వేదనల్ని మనస్సు నుంచి వొదిలించుకునేందుకు చెట్ల చుట్టూ గుంపులు గుంపులుగా అర్థచంద్రాకారంలో కూర్చొని అరచేతిలో లొట్టెలు (దొన్నెలు) వుంచుకొని పల్చటి కల్లురసం సేవిస్తుంటారు. మనస్సులో పేరుకుపోయిన భయాలు, సమస్యలు తాత్కాలికంగా తేలిక బడతాయి. పంచాయితీలు, పరిష్కారాలు అక్కడే జరుగుతుంటాయి. కోర్టు లిటిగేషన్లు, రాజీలు రూపాలు మారుతుంటాయి.

ఏదో బాధను అనుభవిస్తూ ఎవరైనా వూరిలో కనబడలేదంటే దక్షిణ పొలంలో వున్నట్లే.



బాధ అనేది తెలీకుండా సుఖాన్ని అనుభవించే శక్తి, వ్యక్తి లేనేలేదు. సుఖపడాలంటే బాధ అవసరమే!

బాధల నుంచి తప్పించుకునే ప్రయత్నం అక్కడ జరుగుతుంది, సుఖప్రాప్తి కలుగుతుంది. రసార్ణవంలో మునగడానికి అక్కడ రాత్రి, పగలు నియమం లేదు. ఉద్యోగం పురుష లక్షణం అయినందున నేను సొంత వూరు వదలి వేరే చోటుకు వెళ్ళాల్సి వచ్చింది. మా వూరి పొలాలు కొత్తగా నిర్మాణమయ్యే ప్రాజెక్ట్ ముంపులో మునుగుతున్నందున, వాటికి సంబంధించిన టెన్వన్, అడంగలు కాగితాల సేకరణ, వాటి సంతకాల అవసరార్థం మావూరికి రావాల్సి వచ్చింది.

పెద్ద దేవాలయాలమధ్య దేముడిబావి మా వూరి ఆకర్షణ. వూరు పెద్దది కాకపోయినా రెవిన్యూ గ్రామం. ట్రంక్ రోడ్డుకు ఐదు మైళ్ళ దూరంలో వుంటుంది. ఈ ప్రాంతమంతటికి మల్లె పూలు మా వూరినించే ఎగుమతి.

**కథ**

మా వూరి ప్రక్కనుంచే గుండ్లకమ్మ నదిప్రవహిస్తుంటుంది. వర్షాకాలంలో ఏరు బాగా పొంగి పారుతుంది. ఒండ్రు పట్టిన పొలాల్లో మల్లెలు మరీ సుగంధాల్ని వెదజల్లుతాయి. ట్రంకురోడ్డు నుంచి మా వూరి దారి మధ్యలో మంచి నీళ్ళ బావి ఒకటుంది. దానికి గొలుసుతో కట్టిన చేద బొక్కెన వుంటుంది. దాహం తీర్చుకోడానికి ఎవరో మహానుభావులు ఏర్పాటు చేస్తుంటారు. నా చిన్నతనంలో చదివిన పుస్తకాలవల్ల అశోకుడు ఆ బావిని కట్టించాడనుకునేవాడిని. ఎద్దుల బండ్లు, గుఱ్ఱపు బండ్లు సాయంగా వుండేవి మా వూరు వెళ్ళటానికి.

ఇప్పుడు వున్న వూరిలో అన్ని వసతులతో కష్టపడకుండా రోజులు గడుస్తున్నాయి. ఒడిదుడుకులు లేని ఉద్యోగం. ఎప్పుడూ పల్లెత్తు మాట అనని భార్య ఈశ్వరి. ఇప్పుడు ఆరోగ్యమే పరమావధి మా యిద్దరికి. పచ్చికూరలు తినిపిస్తూ, ఎక్కువ నీటిని తాగిస్తూ మార్నింగ్, ఈవెనింగ్ వాకింగ్‌ల సూచనలిస్తూ ఆరోగ్యాన్ని ఎత్తు బంగారంలా చూసుకుంటుంది. డాక్టర్లు ఏర్పరచిన దినచర్య, ఆహార పట్టి మినహా కోరిక వున్నవి ఇంట్లో తినేందుకు వీలులేదు. నా విషయంలో డాక్టరు చెప్పిన దానికి నాలుగు రెట్లు అధికంగా జాగ్రత్తపడుతుంది. తనకు తెలీకుండా ఏమైనా రోగాలు నాలోకి వస్తాయేమోనని కాపలా కళ్ళతో నిరంతరం జాగ్రత్తగా వుంటుంది ఈశ్వరి.


"ఎండలో ప్రయాణం వద్దు, నడవవద్దు, జట్కామీదనే ప్రయాణం చేయాలి, అవీ ఇవీ తినొద్దు" అనే ఈశ్వరి సలహాలతో వూరి ప్రయాణం ఖరారైంది.

గడచిన కాలం స్మృతులు వర్తమాన కాలంలోకి యింకిపోతుంటాయి. అంతర్గతంగా శాసిస్తుంటాయి. అనుభవానికి అందని నియత మన ప్రమేయం వున్నా లేకున్నా నడుస్తూ ప్రవాహంలా జరుగుతుంది. అది కాల ప్రవాహపు వొరవడిలో తీవ్రంగా వుండ వచ్చు, సౌమ్యంగా వుండ వచ్చు.

ఊరిలోకి ప్రవేశించాక గతకాలం వయస్సులోని చిన్న చిన్న రొమాన్సులు గుర్తుకొస్తున్నాయి. నాట్యమాడే వాల్జడల ఆడపిల్లలు, వాళ్ళని ఏడిపించడం, ఏదో కారణం మీద ఇళ్ళ చుట్టూ తిరగటం, సన్నగా విని పించీ వినిపించని సినిమా పాటలు పాడటం, పాడించటం, వెక్కిరించటం, అలకలు, ఆర్భాటాలు, జ్ఞాపకాల వాసనలు.

చిన్నతనంలో దక్షిణ పొలం వెళ్ళాలనే ఉబలాటం ఎక్కువగా ఉండేది. అయితే పెద్దల ఆంక్షలు వుండేవి. వెళ్ళనిచ్చేవారు కాదు. ఏదో వంకతో వెళ్ళి వస్తే దంటు దెబ్బలు తగిలేవి. నా దెబ్బలలో కిష్టిగాడు, కుమ్మరి శీనాయ్ షేర్ చేసుకొని నన్ను తప్పించేవారు.

ఊరికి దక్షిణాన కొండ, దానివెనుక పొలాలను దక్షిణ పొలం అంటారు. ఊరికి నైఋతిలో పెద్ద చెరువు వుంటుంది. అందుకనే వూరు ఎదుగుదల లేదు అని కాశీ విద్యాపీఠంలో చదువుకున్న గోపయ్యపంతులు వాస్తును పలకరిస్తూ తరచూ



అనేవాడు. దక్షిణ పొలానికి కొండ పక్కగా వెళ్ళాల్సి వుంటుంది. పెద్ద పెద్ద రేగుపొదలు పొలాల్లో వేరుశనగ, కంది వేసేవారు. రేగు పండ్లు, తాటిముంజలు చిన్నతనంలో చాలా యిష్టం.

దక్షిణ పొలం చూడాలనే కోర్కె యిప్పుడు, మళ్ళీ యిన్నాళ్ళకి తీరబో తుందనే సంతోషం. చెరువు మీదనుంచి వచ్చేగాలి వొళ్ళంతా హాయిని పులుముతోంది. కొండపక్కనే చిన్న గవర్నమెంట్ కాలనీ ఏర్పాట యింది. దేవాలయం భూమిని ఇళ్ళ స్థలాలకు పంచారు. ఊరిలోని ఇళ్ళకంటే కాలనీ ఇళ్ళే ఆకర్షణీయంగా వున్నాయి. వాటిలో చివరి ఇల్లు పూలమొక్కలు, ప్రహరీ గోడతో చాలా ఆకర్షణీ యంగా వుంది.

ఆ యింటి ముందుగా వెళ్తుంటే-

"ఏమండోయ్, మిమ్మల్నే ఇట్లా రండి" ఆడ గొంతు వినిపించింది.

ఎవరినో ఎవరో పిలుస్తున్నారు అనుకొని అడుగు లు ముందుకు వేశా. గేటు తీస్తున్న చప్పుడుకు పక్కకు చూశాను. అస్తమయ కిరణాల సంధ్యాసమ యంలో మంచి వయసు పొంగులో వున్న స్త్రీ మూర్తి ముందుకు వచ్చింది.

"మరచిపోయావా?" జాలిగా పలకరింపు నుదు టి మీదకు వంగిన ముంగురులతో చిన్ననాటి నేస్తం అంజమ్మ. గడ్డంమీద పుట్టుమచ్చ అంజమ్మను గుర్తుకు తెచ్చింది.

"రావయ్యా" అంటూ గేటు పూర్తిగా తీసింది.

లోనికి నడిచా.

"పెద్దవాడివయ్యావే! చాలా పెద్ద ఉద్యోగమటగా?" వడిగా లోనికి వెళ్ళి మెత్తటి దుప్పటి తెచ్చి మడతబెట్టి యింటిముందు అరుగు మీద పరిచింది.

"హాయిగా కూర్చోవయ్యా" అంటూ లోనికి వెళ్ళింది. ఆ వాతావరణం నిజంగా హాయిగా వుంది. చక్కటి పూలమొక్కలు, చల్లని పైరు గాలి, తల దిమ్మెక్కే పూలవాసన. కిటికీ దగ్గర కూర్చున్నా. ఎప్పుడో చేతి నుంచి జారిన సౌందర్యం నన్ను పలకరించినట్లయింది.

ఒక చేతితో సజ్జరొట్టె అందిస్తూ మంచినీళ్ళ గ్లాసు పక్కన పెట్టి కూర్చుంది. కాలిపోతున్న మనస్సు మీద చల్లని చేయి అందించినట్లయిం ది. ఎన్నాళ్ళయిందో సజ్జరొట్టె తిని... ఆబగా తినేశా. విచిత్రానుభవం. ఆ కళ్ళల్లోకి చూశాను. తను చాలా ప్రశాంతంగా వుంది.

"మీ దక్షిణ పొలానికేనా? కల్లు రుచి చూస్తావా?" అంజమ్మ మాట లకు సిగ్గేసింది. నిర్భీతిగా మాట్లాడుతోంది.

"వీరయ్య ఎక్కడా?" సంశయంగా అడిగాను.

"వీరయ్యా! ఎప్పుడో విడిపోయాం, "నీ సంగతేంటి, చాలా కాలమ యింది నిన్ను చూసి, అంతా బాగున్నారా? పిల్లలేం చేస్తున్నారు?"

వివరాలు అన్నీ చెప్పేశాను.

ఆమె ముఖంలో విచారం కానీ, దిగులు గానీ లేవు. నడివయసు పొంగు ఆకర్షణీయంగా అనిపిస్తోంది. నాకంటే నాలుగు అయిదేళ్ళు చిన్నది. కళ్ళల్లో మంచి వెలుతురు. నల్లటి ముంగురుల జుత్తు నుదిటి మీద పడుతోంది. ఎంతో స్వేచ్ఛను, సుఖాన్ని పొందిన ప్రశాంతత నిండుగా ముఖంలో కనిపిస్తోంది. ఆమెను చూసినకొద్దీ ప్రపంచ సౌంద ర్యం ఆమెలో కనిపిస్తున్నట్లనిపించింది.

ఆమె ముఖంలో విచారం కానీ, దిగులు గానీ లేవు. నడివయసు పొంగు ఆకర్షణీయంగా అనిపిస్తోంది. నాకంటే నాలుగు అయిదేళ్ళు చిన్నది. కళ్ళల్లో మంచి వెలుతురు. నల్లటి ముంగురుల జుత్తు నుదిటి మీద పడుతోంది. ఎంతో స్వేచ్ఛను, సుఖాన్ని పొందిన ప్రశాంతత నిండుగా ముఖంలో కనిపిస్తోంది. ఆమెను చూసినకొద్దీ ప్రపంచ సౌందర్యం ఆమెలో కనిపిస్తున్నట్లనిపించింది.

మన నిజమైన గుణం, ఉద్దేశం మనం ఎంత దాచుకున్నా ఏదో ఒక సమయంలో ప్రతిఫలించి తీరతాయి.

ఎందుకో ఆమె ముందు చిన్నతనంగా ఫీలయ్యాను. ఎంతో బాధ్య తగల ఉద్యోగం. ఆదాయపు వనరులు ఉన్నా అసంతృప్తి, వేదన, జీవి తపు ఆకర్షణ ఉత్సాహం కరువయ్యాయి. ప్రతి నిముషం జీవితం ఎంతో లోతుగా, గాఢంగా గడుస్తోంది. అదృష్టవంతులు జీవితపు పైపై పొరలతో సుఖంగా వుండగలుగుతారు. మామూలు అధికారం, దర్పం, గౌరవాలు సహజమైన ప్రేమముందు పేలవమవుతాయి.

గౌరవం కోసం ఎంతో భయంతో, కలిగే వాంఛలను అరగదీసుకొని, బయటపడకుండా జాగ్రత్తగా గడిపిన జీవితం, ఈమె ముందు వెలాతెలా కనిపిస్తోంది.



నల్లనిమబ్బుల మూలాన చీకటి మరీ కమ్ము కొస్తోంది. చినుకులు మొదలయ్యాయి. రేకులమీద వర్షం చినుకులు టపటపా శబ్దం చేస్తు న్నాయి.

"వానొచ్చేట్లుంది లోనికి రండి"అంటూ లోనికి వెళ్ళింది అంజమ్మ.

వర్షం హెచ్చడంతో గాలీ పేట్రేగిపోయింది.

"అంజమ్మా! నిన్ను ఇబ్బంది పెడ్తేస్తున్నా" అంటూ లోనికి నడిచాను.

"నాకు ఇబ్బంది ఏముంది? మీరు దిగబడిపోయారు"

మంచం మీద పరుపు దగ్గరలో ముక్కాలు పీట, కొయ్య కుర్చీ వున్నాయి. మధ్య ద్వారానికి దారం లేసుల కర్టెను వుంది. గోపికలతో కృష్ణుని రాసక్రీడల ఫోటో ఫ్రేం గోడకు వుంది.

జీవితంలో అన్నీ అమరివున్నా ఏదో వెలితి, అసంతృప్తి. పొద్దున్నే న్యూస్ పేపరు చదవడం, పగలు ఆఫీసు, రాత్రి టీవి చూడటం, నిద్రించడం రొటీను జీవితం రసవిహీనంగా మారింది. పత్రికలలో వచ్చే ఆరోగ్య సమాచార వివరణ ఎక్కువగా వుండేటప్పటికి శరీరంలో చిన్న చిన్న మార్పులు, ఆందోళన కలిగిస్తున్నాయి. ఈశ్వరి తన అతి జాగ్రత్తల తో అనారోగ్యానికి తరచూ గురి అవుతుంది. ఏదో జరుగబోతుందనే ఆం దోళన. జాగ్రత్తలు, పొరపాట్లు, పశ్చాత్తాపాలతో కాలం గడుస్తోంది. ఆఫీసు వాతావరణం యింటి వాతావరణంతో వయస్సు పెరుగుతున్న భావం బలీయంగా మారింది.

మెదడునీ, మనస్సునీ సర్వేం ద్రియాలను ఆక్రమిస్తున్న నిస్సహా యత దైనందిన జీవితం.

ఊరిలో అంజమ్మ యిల్లు, మా యిల్లు పక్కపక్కనే వుండేవి. దాటడానికి వీలయ్యే చిన్న ప్రహ రీ గోడ. ఎప్పుడూ మాయింట్లో తిరిగే అంజమ్మ ఋతుమతి అయ్యాక తరచుగారావటం మానే సింది. హైస్కూలు చదువులకు ఒంగోలు వెళ్ళటం, శలవులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడటం పరిపాటి. మంచినీటికి

చమత్కార
ఉంగరం ఉచితం
ఈ చమత్కార సిద్ధ ఉంగరం ధరించి లేదా పొంది ఇష్టమైన స్త్రీ లేదా పురుషుని పేరు తల్చుకుంటే చాలు ఆమె లేదా అతడు ఎంతటి కఠిన హృదయుడైనా మీ పాశ క్రాంతులవుతారు. వ్యాపారంలో మీరు ఉన్నత స్థానం పొందుతారు. కోర్టులో కేసు గెలుపొందుతారు పరీక్షలో విజయం పొందుతారు. ఉన్నతోద్యోగం పొందు తారు. ఇష్టమైన వారిని వివాహం చేసుకుంటారు. పుత్రప్రాప్తి పొందుతారు మరియు ఎంత దుష్ట గ్రహాలైనా అనుకూలంగా మార్చి మీ జీవితంలో సుఖ శాంతి మరి యు సంతోషాన్ని చేకూర్చిపెడుతుంది. ప్రస్తుతం ఈ తాంత్రిక ఉంగరం కొద్దిరోజులపాటు ప్రత్యేక పరీక్ష కోసం ఉచితంగా ఇవ్వబడుతుంది. తక్షణం వ్రాయండి. Advt.
Sanjay Jyothishyala
PO - KODERMA - 825410
The Publisher is not responsible any dispute in this regard

లేరు సాయంత్రాలలో అందరూవెళ్ళేవారు. ముఖ్యంగా వేసవిలో 'చెల లో పట్టిన నీరు చాలా చల్లగా వుంటాయి. దక్షిణ పొలం కల్లు హడావు వున్న రోజులలో మంచినీటికి 'చిలకలేరు'కు అందరూ వెళ్ళేవారు. చాలా డిగా గడిచేది. తెచ్చుకొన్న తినుబండారాలు దారంట తింటూ కబుర్లతో వారు.

ంజమ్మ తండ్రి ఆకస్మికంగా మరణించడం, కుటుంబ పరిస్థితులు తారు కావడంతో వయస్సు ఎక్కువ వున్నా మేనమామను వివాహం చేసు మేదరమెట్ల పుగాకు కంపెనీలో గ్రేడింగు పనికి వెళ్తుండేవారు. నాకు పులతో, ఉద్యోగంతో వూరు విడిచి వెళ్ళటంతో సంబంధాలు దూరం య్యాయి.

ంజమ్మా పిల్లలులేరా ఇంట్లో"బాగోగులు అడుగుదామనిపించి అడిగాను. వరూ లేరు. అమ్మ ఆరు నెలల క్రితం చనిపోయింది. అయినవాళ్ళు ఎవ లేరు నువ్వు తప్ప" చిలిపిగా చూసింది. ఈ యిల్లు నాలుగు ఎకరాలు ణి వున్నాయి.

ప్పుడు ఆమె జీవితం యిరుకు కాదు. ఎంతో విశాలంగా వున్నట్టుంది. లు, ద్వేషాలు ఉండవు. ఒకరినొకరు గాయాలు చేసుకోవడం వుండదు. దిటిమీద పెద్ద బొట్టుతో వసంత ఛాయలో వదులైన శిరోజాలతో వెలు వాకిళ్ళు తెరుస్తూ పరిపక్వ స్వప్నం దృశ్యమైనట్లుంది తను.

మె కళ్ళు జాలిగా మెత్తగా వున్నాయి. ప్రతి నిముషం ఆమెవైపు ఆకర్షితు అవుతున్నాను. జీవితం మీద ఏదో అందాలు వెదజల్లే కళ ఆమె దగ్గర నిపించింది.

యంత్రం ఈ వర్షం, ఈ చిరుచీకటి ఏదో మాట్లాడాలని, కావాలని ప్రేరే న్నాయి. ఈ మోహ తమకం హాయిగా వుంది.

ఉధృతమై దీపాన్ని వణికించింది. ఒక్క ఉదాటున లేచి పమిట అడ్డంగా పెట్టబోయింది తను. ఆ వూపుకు కురులన్నీ నా ముఖం విప్పుకున్నాయి. తమకపు తెర నన్ను కమ్మేసింది. కమ్మటి విచిత్ర లు వెద జల్లాయి. ఝుంఝూ వీచికలు నన్ను నిలువెల్లా చుట్టేసిన తమో స్వప్నమైంది.

వేళ్ళు నా శరీరాన్ని తాకాయి. జలపాతం దూకిన స్పర్శ. రివ్వున గువ్వల్లా శరీరమంతా రోమాంచితమై జలదరించింది. సమయ స్పర్శకై ుచూసే కోర్కెలు ఎగిసిపడ్డాయి.

చి చిట్టి కాంతి కిరణం మెల్లగా ప్రసరిస్తోంది. ప్రతి రక్తపు అల, ప్రతి నా రసమయమై పూరుతూ ఉద్వేగపు అనుభూతి తరంగాల్ని వూపుతూ ర్ణవాలు మునిగిన అనుభవం.

దనకు మనస్సు ఉత్తేజితమైంది. నిద్రాణమైన కోర్కె విజృంభించింది. వారించింది. నేను ఆగిపోయా!!

పదాయ గౌరవనీయ బుద్ధిమంతుడు ఎవరో శరీరంలో జొరబడ్డాడేమో! ుపాటుతో వెనక్కు తగ్గింది. లోనికి వెళ్ళి వేడిపాలు, పాలముంతలోం పి తీసుకువచ్చి ముక్కాలు పీట మీద గ్లాసు వుంచింది.

స్త జ్ఞానేంద్రియ కర్మేంద్రియాలు ఎట్లా స్పందించాయో ఆశ్చర్యమేసిం న్నీ సంవత్సరాలుగా పరిచితమైన ఈశ్వరి దగ్గర ఈ స్పందన కలగదే ప్రశ్నకలిగింది. శక్తి తగ్గినదనే భావనతో అనారోగ్యంగా ఆలోచించుకుం మయాన్ని జారవిడుచుకున్నామా? ఇంతటి ఉత్సాహ ఉద్రేకాలు ఎక్కడి వచ్చాయి? ఎందుకు వారించిందో అర్థం కాలేదు.

న్న ప్రేమించానయ్యా, నువ్వంటే నాకిష్టం. ఎప్పుడూ నిన్నే ఊహించు టాను" నిశ్శబ్దాన్ని భగ్నం చేసింది. తొందరపడ్డానేమో అనిపించింది.

-చెడు, అందం-వికారం అన్నీ హృదయంతో మాట్లాడేవారికే వర్తిస్తాయి. విధానంలో నీతులు మారుతున్నాయి. మనసు అంతరంగంలో ఏది ది ధర్మమో తెలుస్తుంది. అసలు ఏది ధర్మం? పుస్తకాలలో పెద్దవారి లో వారి ఆచరణలో కష్టసాధ్యమయినదేనా ధర్మం? ఎవరికి వారు కొన్న నీతి ధర్మంవల్లే హాయిగా సుఖపడుతున్నారేమో? నియమాల లు ఎక్కువై జీవితం ప్రశ్నార్థకమౌతుంది.

నమ్మిన దానికోసం జీవితమంతా ఖైదు అనుభవిస్తూ అన్ని కష్టాలని తో స్వీకరించి అంతశ్శాంతి పొందిందా? మనిషి స్వభావంలో ఉత్త ి అంతరాత్మ. అంతశ్శాంతి వున్న మనిషికి ఇంద్రియ సుఖాలకై దేవులా దేమో! ఒంటరి అయి అంతర్ముఖిగా అనంతానందాన్ని పొందిందా?

అనేక స్థాయిలలో కలిగే పరిణామాలలో నీతిధర్మాలు మారుతుం ఉన్నతమైన పరిణామ స్థితి మనిషి పరిపూర్ణతను తెలియజేస్తుంది. ఆరాధనా చంక్రమణంలో శాంతి కిరణం నన్ను తాకింది.

# వైద్య రత్నాకరం

## సౌందర్య మూలిక... కలబంద

కలబంద (అలోవీరా) మొక్క గ్రామీణులకు చిరపరిచయమే. దీని లోని ఔషధగుణాలే ఇందుకు కారణం. ఆధునిక పరిశోధకులు ఈ మొక్కపై పరిశోధనలు సాగిస్తున్నారు. చర్మ సౌందర్యానికి, కాలిన గాయాలకు, విరేచనాలు తగ్గటానికి మన గ్రామీణులు ఎప్పటి నుండో దీనిని ఉపయోగిస్తున్నారు. ఆధునిక నగరాల్లో ప్రస్తుతం బ్యూటీషియన్లు అలోవీరాను శరీరం నునుపుకు వాడుతున్నారు. ఇంకా పలు ఆయుర్వేద మందులలో కలబంద ఆకును ఉపయోగిస్తున్నారు. యుద్ధ క్షేత్రంలో గాయపడ్డ సైనికునికి రక్తస్రావం ఎక్కువగా ఉంటుంది. అతనికి వైద్యం అందేలోపే కొన్నిసార్లు మరణం కూడా సంభవిస్తుంది. ఇలాంటి వారికి రక్తం అందించే లోపు మృత్యువునుండి కాపాడటానికి అలోవీరా సహా యపడుతుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. కలబంద ఆకుల ద్రవం గాయపడ్డ అవయవాల పనితీరును నిలకడగా ఉండేవిధంగా చేసినట్లు వారు కనుగొన్నారు. తీవ్రంగా రక్తాన్ని కోల్పోయిన ఎలుకల అవయవాల్లో ఈ ఫలితాన్ని కనుగొన్నట్లు పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తెలిపారు.



కలబంద యాంటీ-ఇన్‌ఫ్లామేటరీ గుణాలతో ఉంటుంది. గాయాలైనప్పుడు దీనిని బాధా నివారిణిగా ఉపయోగిస్తారు. గుండె జబ్బులు, స్ట్రోకు, మధుమేహ వంటి వ్యాధుల చికిత్సకు దీనిని వాడతారు. రక్త ప్రసరణల్లో సంభవించే వైరుధ్యాల వల్ల కలిగే వ్యాధులకు కలబంద ఉపకారి. అంతర్గత వ్యాధులైన ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ వంటి ఇన్‌ఫ్లామేటరీ వ్యాధుల నివారణలో ఈ మొక్క పనితీరును శాస్త్రవేత్తలు పరిశోధిస్తున్నారు. తీవ్రంగా రక్తం కోల్పోయిన పరిస్థితుల్లో దీని రసం వల్ల మేలు జరగవచ్చని కూడా డాక్టర్ మిచెల్ ఫింక్ బృందం అభిప్రాయపడుతోంది. ఒక అవయవానికి తీవ్ర గాయమైనప్పుడు రక్తం విపరీతంగా కోల్పోవడం వల్ల దీనిని పునస్థాపితం చేయడం కోసం గుండె, మెదడు, కాలేయం వంటి అవయాల నుండి సంబంధిత ఆర్గాన్‌కు రక్తం చేరుతుంది. వెంటనే బయటి నుండి రక్తాన్ని అందించలేకపోతే ఈ అవయవాలు పనిచేయక మనిషి చనిపోయే అవకాశం ఉంది. నరాల్లో రక్త వేగాన్ని నియంత్రించడానికి అలోవీరా ఉపయోగపడుతుందని గతంలో పిట్స్‌బర్గ్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అయితే మనుషుల్లో అది ఎంతవరకు పని చేస్తుందనే విషయాన్ని నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు వారుతెలిపారు. ఒకవేళ బాగా పనిచేస్తుందని తెలిస్తే గాయాలైనప్పుడు వాడే మందుల కంటే దీని వినియోగం విస్తృతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీనినుండి తయారు చేసిన ఒక జెల్ కడుపులోని అల్సర్ల నివారణకు కూడా ఉపయోగపడుతుందని లండన్‌లోని క్వీన్స్ మేరీ స్కూల్‌ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు స్పష్టంచేశారు. మచ్చలకు, సన్‌బర్న్‌లకు, కీటకాలు కుట్టినప్పుడు ఏర్పడే చర్మ సమస్యలకు కూడా దీనిని వాడవచ్చు. తేలికపాటి విరేచనాలను అరికట్టడానికి, రోగ నిరోధకశక్తిని ఇనుమడింప చేయడానికీ ఇది దోహదపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. చర్మ పిహెచ్‌ను సహజంగా నిలకడగా ఉంచుతున్నందున అలోవీరాను చర్మ సౌంద ర్యసాధనాల్లో, లోషన్లలో సాధారణంగా ఉపయోగిస్తున్నారు. రకరకాల రుగ్మతల నివారణకు కలబంద ఎలా పనిచేస్తుందనే విషయంపై విస్తృతంగా అధ్యయనాలు చేస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న వనమూలికల ఔషధ గుణాల తెలుసుకొని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడం ఉత్తమం.

- శ్రీనివాస్ కాసాని